
మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
ఆదివారం | 14 | జూన్ | 2026 | పేజీలు : 10

# సాగు పండుగకు 'కూటమి' భరోసా

## భూసార రక్షణే లక్ష్యంగా ముందడుగు..31,058 క్వింటాళ్ల వరి విత్తనాల పంపిణీకి రంగం సిద్ధం : వ్యవసాయ మంత్రికి కింజారపు



**శ్రీకాకుళం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించి, లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా అడుగులు పడుతున్నాయి. కేవలం సచివాలయాల సమీక్షలకే పరిమితం కాకుండా, రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ ,వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే అన్నదాతల ముంగిటకే రాయితీ విత్తనాలను చేరవేసే మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, ప్రతి పెట్టుబడిపై రైతుకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ ప్రత్యేక కార్యాచరణ ముఖ్య ఉద్దేశం. పారదర్శక పంపిణీ: దళారీ వ్యవస్థకు ముకుతాడు.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా విత్తనాల కొరత లేదా బ్లాక్ మార్కెట్ దందాలు జరగకుండా ముందస్తుగానే గ్రామాల్లోని 'రైతు సేవా కేంద్రాల' ద్వారానే



2వ పేజీలో

# ఈ నెల 15 నుండి ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

## నెల రోజులపాటు ఇంటింటికి బిఎల్ఓ లు : కలెక్టర్. అభిషిక్త్ కిషోర్



**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జూన్ 15 నుండి ప్రారంభ మవుతుందని ,ఈనెల 15 నుండి వచ్చే నెల 14 వరకు బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల ఎన్యుమరేషన్ (గణన )చేస్తారని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ వెల్లడించారు. ఈ ఏడాది మే నెల 25 వరకు ఓటర్లుగా నమోదైన ఓటర్లందరికి ఎన్యుమరేషన్ ఫారం ఇన్ డూప్లికేట్ బిఎల్వోలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తారన్నారు. బిఎల్ఓ ఓటర్లకు ఫారం ఎలా నింపాలో వివరించి ఆ నింపిన ఫారంను తిరిగి వారి నుండి సేకరిస్తారన్నారు .ఇచ్చిన రెండు ఫారాల్లో ఒకటి బి ఎల్ ఓ తీసుకుని రెండోది ఓటర్ కు రశీదు గా తిరిగి ఇస్తారని తెలిపారు.బి ఎల్ ఓ ఇంటికి వచ్చినప్పుడు ఇం టికి తాళం వేసి (డోర్ లాక్) ఉంటే ఎన్యుమ రేషన్ ఫారం ను ఇంటిలో ఉంచుతారు. మూడు సార్లు వరకు ఆ గృహాన్ని సందర్శించి వారి నుండి నింపిన ఫారం సేకరిస్తారని, ఎన్యూమ రేషన్ ఫారం ను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకుని నింపి తిరిగి అప్లోడ్ చేసి ఆ ఫారం ను బి ఎల్ ఓ కు అందజేయు టకు కూడా అవకాశం కలదని పేర్కొన్నారు.బిఎల్వోలు సేకరించిన ఫారంలను ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ కోసం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి అందజేస్తారన్నారు. ఓటర్లు నింపిన ఎన్యుమరే షన్ ఫారం లను బిఎల్వోలకు తప్పనిసరిగా అందజేయాలని,ఓటర్లు సంతకం తో తిరిగి బి ఎల్ వో నకు అందజేయకపోతే జూలై 21న ప్రచురించే డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ లో ఓటర్ గా నమోదు కారని తెలిపారు .జూలై 14న పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ (హేతు బద్ధీకరణ) జరుగు తుందని,జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తారన్నారు 2002 ఓటరు జాబితా తో మ్యాప్

2వ పేజీలో

# విత్తనాల బంతులతో పచ్చదనం పెంపొందించుదాం

- ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి
- చిరంజీవి చౌదరి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** విత్తనాల బంతులతో పచ్చదనం పెంపొందించుదాం అని ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విశాఖపట్నం లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సిఇఒ పి విజయకుమార్ ఆధ్వర్యంలో, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోందని వివరించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నలభై ఏళ్ల విత్తనాల

2వ పేజీలో

# పదికి చేరిన స్టీల్ ప్లాంట్ మృతుల సంఖ్య

## చికిత్స పొందుతున్న మరో కార్మికుడు శనివారం మృతి

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో చికిత్స పొందుతున్న మరో కార్మికుడు శనివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య పదికి చేరింది.స్టీల్ ప్లాంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాంట్రాక్టర్ కార్మికుడు గోకివాడ సూరిబాబు సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విధితమే . పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు. అతనికి భార్య వరలక్ష్మి, పిల్లలు లోకేష్, పరిమళ ఉన్నారు.

# విత్తనాల బంతులతో పచ్చదనం పెంపొందించుదాం

**ఒకటి తరువాయి**

బంతులు విద్యార్థులతో చేయడం జరుగుతుంది అన్నారు. మనమంతా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం అని వివరించారు . విశాఖపట్నం చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ కాశీ విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి అని వివరించారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం అని కోరారు. జివిఎంసి అడిషనల్ కమిషనర్ వర్మ మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ మానవాళి బాధ్యత అని పేర్కొన్నారు. జివిఎంసి చాలా కాలంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తొ కలిసి విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో వనమాలి సిటిజి అడ్మిన్ లు అరుణ, సరిత లు, ఏరియా లో అడ్మిన్ లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ చీఫ్ మేనేజర్ కళ్యాణి, సీనియర్ మేనేజర్ నిమ్మకాయల మూర్తి, ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సమన్వయకర్తలు పి. మాలతి, పి భాస్కర్, జె రాజేశ్వరి తదితరులు విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది.

# ఈ నెల 15 నుండి ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**ఒకటి తరువాయి**

కానీ లేదా మ్యాప్ అయ్యి వివరాల్లో వ్యత్యాసం ఉన్న ఓటర్లకు ఈఆర్వో లునోటీసు లు జారీ చేసి వారి నుండి సంబంధిత సమాచారం తో తదుపరి నిర్ణయం తీసుకొంటారు.జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ చేసు కోవచ్చని ఎవరైనా ఓటరు జులై 14 లోపు పూర్తి చేసి సంతకం చేసిన ఎన్యూమరేషన్ ఫోరం సమర్పించ లేక పోయిన వారు తిరిగి ఫోరం 6 ద్వారా పేరు నమోదుకు జులై 21 నుండి ఆగస్టు 20 దాకా సమయం వున్నదని. జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిష్కరిస్తారని , సెప్టెంబర్ 22 న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారన్నారు. ఇప్పటికే బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బిఎల్ఎ లను నియమించమని సూచించామని ,సర్ కార్యక్రమానికి సహకరించాలని కోరామని చెప్పారు . ఈఆర్వో లతో,ఏఈఆర్వోలతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా సర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. బిఎల్వోలు ఇంటికి వచ్చిన సమయంలో పూర్తి వివరాలతో నింపిన న్యూమరేషన్ ఫారాలను అందజేసి తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉండే విధంగా చూచుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేయవచ్చని , ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో లేదా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు ఓటరు జాబితా స్వచ్ఛత సమగ్రత కోసం ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( సర్ )ప్రక్రియ చేపట్టిందన్నారు. 2004 వరకు సర్ ఒక సాధారణ ప్రక్రియ గా నిర్వహించబడేదని ,వేగవంతమైన పట్టణీకరణ విద్యా ఉపాధి కోసం తరచుగా వలసలు ,డూప్లికేషన్ ఆఫ్ ఓటర్లు ,ఓటర్ల జాబితా నాణ్యత పై రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని,అనర్హులు జాబితాలో ఉండకూడదని ఎన్నికల సంఘం సర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.

# సాగు పండుగకు 'కూటమి' భరోసా

**ఒకటి తరువాయి**

నేరుగా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. దీనివల్ల రైతులు పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం గానీ, పంపిణీ కేంద్రాల చుట్టూ తెల్లవార్లూ క్యూ కట్టాల్సిన తిప్పలు గానీ తప్పనున్నాయి. జిల్లా వ్యాప్తంగా సాగు అవసరాలను శాస్త్రీయంగా గుర్తించి, యుద్ధప్రాతిపదికన విత్తనాలను అందుబాటులో ఉంచారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగానే ఏకంగా 31,058 క్వింటాళ్ల మేలు రకపు వరి విత్తనాల నిల్వలను ముందస్తుగా సమకూర్చారు. సాగు పెట్టుబడి తగ్గించేందుకు సాధారణ రైతులకు కిలో వరి విత్తనంపై పది రూపాయల రాయితీని అందిస్తుండగా, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన గిరిజన రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తూ ఏకంగా తొంభై శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తోంది. విత్తనాలు, ఎరువుల కొరత, అక్రమ నిల్వలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## మేలు రకపు వంగడాలు.. దిగుబడికి ధీమా

రైతుల భూములకు, వాతావరణ పరిస్థితులకు అనువైన, మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలను శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎంపిక చేసి రైతు సేవా కేంద్రాలలో సిద్ధం చేశారు. తక్కువ నీటితో, రోగ నిరోధక శక్తి కలిగి ఉండే ఎంటీయు-1061, ఎంటీయు-1064, ఎంటీయు-1121, ఎంటీయు-7029, ఎంటీయు-1318, ఎంటీయు-1224, మరియు ఎంటీయు-1262 రకాలను రైతులకు పంపిణీ చేస్తున్నారు.మార్కెట్ రారాజు బీపీటీ. అందుకే నాణ్యమైన దిగుబడి, గిరాకీ ఉండే బీపీటీ-5204 రకాన్ని కూడా విస్తృతంగా అందుబాటులో ఉంచారు. రానున్న కాలంలో ఎల్-నినో వాతావరణ పరిస్థితుల వల్ల తలెత్తే వర్షాభావ సవాళ్లను ముందస్తుగానే అంచనా వేసి వ్యవసాయ శాఖ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యూరియా, ఇతర రసాయన ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే ముఠాలపై నిఘా పెట్టారు. జూన్ నెల నుంచే వారం రోజుల ముందే రైతులకు పారదర్శకంగా కూపన్లు జారీ చేయడం ద్వారా ఎరువుల సరఫరాను క్రమబద్ధీకరిస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో ఎరువులు అందుతాయి.భూసార రక్షణ: రసాయనాలకు స్వస్తి.. పచ్చిరొట్టే ప్రత్యామ్నాయం వ్యవసాయ రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న అతిపెద్ద సవాలు భూసారం క్షీణించడం. అధిక దిగుబడుల కోసమంటూ విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడటం వల్ల భూమాత క్రమంగా తన జీవాన్ని కోల్పోతోంది. ఇది పెట్టుబడి ఖర్చులను రెట్టింపు చేయడమే కాకుండా పంట నాణ్యతను దెబ్బతీస్తోంది. ఈ ట్రెండ్ను మార్చేందుకు కూటమి ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల సాగును ఒక ఉద్యమంలా ప్రోత్సహిస్తోంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూమికి నత్రజని, సేంద్రియ కర్బనాన్ని సహజసిద్ధంగా అందించే జీలుగ, జనుము విత్తనాలను ప్రభుత్వం పెద్దఎత్తున సరఫరా చేస్తోంది. ప్రకృతితో ముడిపడిన ఇటువంటి సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయడం ద్వారా రసాయన ఎరువుల ఖర్చు ముప్పై శాతం వరకు తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.అధిక దిగుబడుల కోసమంటూ విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడటం వల్ల మన కన్నతల్లి లాంటి భూమాత క్రమంగా జీవాన్ని కోల్పోతోంది. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు భారంగా మారుతుంటే, మరోవైపు నేల తల్లి నిస్సారమవుతోంది. ఈ దుస్థితి మారాలి. భూసారాన్ని సహజసిద్ధంగా పెంచేందుకు జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువుల సాగును మన కూటమి ప్రభుత్వం ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. ప్రకృతితో ముడిపడిన, పెట్టుబడి తక్కువగా ఉండే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వైపు మనం అడుగులు వేయాలి. రసాయన మహమ్మారి నుంచి నేలను కాపాడుకుంటూ, భావితరాలకు బలమైన భూమిని అందిద్దాం. ఖరీఫ్ సాగు పండుగలో మీ ప్రతి అడుగుకూ మన ప్రభుత్వం కొండంత అండగా ఉంటుంది.

# రోడ్డు మార్గం నుండి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలి

**- వరదల సమయంలో 24 గిరిజన గ్రామాలు చీకట్లోనే**

**- అధికారుల నిర్లక్ష్యంపై సీపీఎం ఆగ్రహం**

**- స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక**

**కూనవరం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** కూనవరం మండలంలో వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాయం సీతారామయ్య తీవ్రంగా విమర్శించారు. చిన్నార్కూర్ (జిన్నెలగూడెం) - బురదగూడెం మీదుగా బొజ్జరాయి వరకు ఉన్న సుమారు 24 గిరిజన గ్రామాలు ప్రతి ఏడాది వరదల సమయంలో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆర్ అండ్ బీ రోడ్డు మార్గం ద్వారా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని, అలాగే ఆర్కూరు- రేపాక- అభీచర్ల రహదారి వెంట విద్యుత్ లైన్ నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే రహదారి మార్గంలో విద్యుత్ లైన్ ఇవ్వకుండా, అవకాశం లేని ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా విద్యుత్ లైన్లు మంజూరు చేస్తున్నారని సీపీఎం నాయకులు



ఆరోపించారు. వరదల సమయంలో విద్యుత్, తాగునీరు, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాబోయే వరదలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం, విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ఆర్కూరు -రేపాక -అభీచర్ల రోడ్డు మార్గంలో విద్యుత్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మార్గాన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకపోతే మండల ప్రజలను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీఎం కూనవరం మండల కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాస రావు, పొడియం రామారావు, బాబు బొర్రయ్య, మడకం నాగమణి, ఎంపీటీసీ అమ్మాజీ, ఆవుల మురళి, కర్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను సందర్శించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్



**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను, అక్కడ నిర్వహిస్తున్న సాహస క్రీడల (అడ్వెంచర్ స్పోర్ట్స్) కార్యకలాపాలను మరియు ఏపీటీడీసీ సమాచార ఓ రిజర్వేషన్ కౌంటర్‌ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఈ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా మరియు పచ్చదనంతో ఉట్టిపడేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌కు వచ్చే పర్యాటకుల వాహనాల కోసం సరైన పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలని, అలాగే ఇక్కడికి విచ్చేసే సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తగిన ముందస్తు జాగ్రత్తలు మరియు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్‌తో పాటు ఏపీటీడీసీ డీవీఎం జీవీబీ జగదీష్, జీవీఎంసీ మధురవాడ జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, స్వచ్ఛఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ మరియు పీజీ సర్వీసెస్ ప్రతినిధి నాగలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మహిళల భద్రతపై విస్తృత అవగాహన

## అప్రమత్తతో నేరాలకు చెక్ :జికెవీధి సీఐ,ఎస్ఐ



**గూడెంకొత్తవీధి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ సూచించారు. శనివారం దేవరపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, రహస్య సంఖ్యలు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఆకర్షణీయమైన సందేశాలు, నకిలీ ఫోన్ కాల్స్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే మహిళలపై జరుగుతున్న వేధింపులు, హింసాత్మక ఘటనలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మహిళలను గౌరవించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత మంచి మార్గంలో నడుచుకుంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామస్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవరపల్లి మాజీ సర్పంచ్ బుజ్జి బాబు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగించి, సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంపొందించిందని పాల్గొన్న వారు అభిప్రాయ పడ్డారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలోని కూర్మన్నపాలెం లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలోవ్యక్తి మృతి చెందాడు. స్కూటర్ మీద వెళుతున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టిన ఘటనలో క్షతగాత్రుడి పరిస్థితి విషమంగా మారింది. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్జి పాలిమర్స్ ఘటనలో రూ.కోటి నష్టం పరిహారం అందజేసినట్టు స్టీల్ ప్లాంట్ మృతులకు ప్రకటించాలి : ఆల్ఫా కృష్ణ



**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఎల్జి పాలిమర్స్ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. కోటి నష్టం పరిహారం జగన్మోహన్ రెడ్డి అందజేసినట్టు స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతులకు రూ. కోటి చంద్రబాబు ప్రకటించాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆల్ఫా కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మద్దిలపాలెంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎక్కడా ఇలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ కార్మిక సంఘాలను కించపరిచేలా మాట్లాడడం సరికాదని చెప్పారు. స్టీల్ ప్లాంట్ అంశంలో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. ఎల్జి పాలిమర్స్ ఘటనలో కంపెనీ ప్రతినిధులను తమ వైసిపి ప్రభుత్వం జైలుకు పంపిందని, ఎం ఎన్ సి కంపెనీ ప్రతినిధులను జైలుకు పంపిన చరిత్ర తమదని గుర్తు చేశారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్థాయికి తగ్గట్టుగా మాట్లాడటం లేద న్నారు. హోం మంత్రి పనితీరు రాజ్యాంగ బద్ధంగా లేదని విమర్శించారు. తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారని ప్రశ్నించారు. కమ్యూనిస్ట్ నేతలను కాల్చిన ఘనత చంద్రబాబు దన్నారు. కార్పొరేట్ వర్గాలకు రూ. 99 పైసలకే భూములు కట్టబెట్టడం సంపద సృష్టా అని అడిగారు. మీడియా సమక్షంలో హోం మంత్రి అనిత చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలకు చేసిన మంచిపై చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. హోం మంత్రి అనిత తీరు మార్చుకోవాలని, లేని పక్షంలో హోమ్ మంత్రి అనితకు ఇకపై ధీటుగా బదులిస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై పనిచేసే తమకు ప్రభుత్వం బెదిరిస్తే భయపడేది లేదని స్పష్టం చేశారు. వైఎస్. జగన్ ఆలోచనా విధానమే రాష్ట్ర అభివృద్ధికి శరణ్యం అని, ప్రజలు వైసిపి ప్రభుత్వం కావాలని కోరుకుం టున్నారన్నారు.

# కూటమి ప్రభుత్వం పై ఓర్వలేకే జగన్ రెడ్డి నిందలు

## టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి నిందలు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు ఆన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండుకళ్ళుగా చేసుకొని పాలన అందిస్తున్న కూటమి పాలనలో అసంఘిటిత శక్తులకు నో ఎంట్రీ అని అన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి పారదర్శకంగా జరిగిన డిఎస్సీ పై నిందలు వేశారని, ప్రమాదవశాత్తు జరిగిన స్టీల్ ప్లాంట్ ఘటనను రాజకీయం చేయాలని చూశారని అన్నారు. మీరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా జనం నమ్మే స్థితిలో లేరని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారని అన్నారు. సూపర్ సిక్స్ లో నాలుగు హామీలు అమలు అయ్యాయని ఇంకా మిగిలిన రెండు హామీల అమలుకు రూకల్పనలు జరుగుతున్నాయని అన్నారు. అబద్దాలు చెప్పడం, మోసం చేయడం కూటమి పాలనలో లేదని అన్నారు. ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు 4,000 రూపాయలకు పెంచారని, స్త్రీ శక్తి అమలులో ఉందని, దీపం పథకం రన్నింగ్ లో ఉందని, ప్రతీ రైతుకు ఏడాదికి 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందుతుందని, ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందన ద్వారా ఏడాదికి 15,000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. భోగాపురం విమానాశ్రయం జూలై లో దేశ ప్రధాని చేతులమీదుగా ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని అన్నారు. ఈ పథకాల అమలు మీ కళ్ళకు కనబడటం లేదా జగన్ రెడ్డి అని గంటా నూకరాజు ప్రశ్నించారు.

# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ కొనసాగించాలి



**మంచంగి పుట్టు , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఉపాధి హామీ కూలీలను ఫేషియల్ అటెండెన్స్ విధానం రద్దు చేసి పాత పద్ధతితోనే పునరుద్ధరించాలి. 15 వ, తేదీన పాడేరు లో జరిగే ఉపాధి హామీ సదస్సును జయప్రదం చేయండి. అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండల కేంద్రంలో, సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు అధ్వర్యంలో, ఉపాధి కూలీ మెట్లతో సోదరీ సోదరులారా! 2005 సంవత్సరంలో యూపీఏ-1 ప్రభుత్వంలో వామపక్షాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఏర్పడింది. ఈ చట్టం పేద ప్రజలకు హార్దికంగా ఎంతగానో ఉపయోగపడుతుంది సీతారామరాజు జిల్లా1.70,547 జాబ్ కార్డులకు గాను3,34,37 మంది ఉపాధి కార్మికులు ఈ పథకంలో నమ్ముకుని ఉపాధి పొందుతూ జీవన సాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కాలంలో ఉపాధి చట్టాన్ని సవరణ చేసి బలపరిచిన వి బి జి రామ్ జి పథకం పేరును మార్చులు చేసింది. ఈ కొత్త విధానంతో ఉపాధి 2 పూటలు అటెండెన్స్ విధానం తీసుకొచ్చింది, ముఖ హాజరు తప్పనిసరి అవ్వడం వల్ల ఉపాధి కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు, ఏజెన్సీ ప్రాంతంలో సరియైన నెట్ సౌకర్యం అందుబాటులో లేక 2 సార్లు ముఖ హాజరు కోసం ఉపాధి కార్మికులు కిలోమీటర్ల దూరంలో తీవ్రమైన ఎండలు నడిచి గంటల తరబడి నిరక్షణతో ఫేషియల్ ఫోటో వేచి ఉంటున్నారు. అవస్థలు పడి పనిచేసిన కార్మికులకు హాజరు పడక పోవడం వలన కార్మికులు ఆందోళన చెందుతున్నారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న వైసిపి పార్టీ పార్లమెంట్లో మద్దతు ప్రకటించారు, రాష్ట్రంలో ప్రజలకు హాని కలి కలిగించే విధానాలకు అమలు చేస్తుంటే నోరు మెదపకుండా వత్తాసు పలుకుతున్నారు, మన రాష్ట్రంలో అధికారిక పక్షం ప్రతిపక్షంగా ఉన్న దేశంలో మాత్రం 2 పక్షలు ఒకటే, ఉపాధి గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతంనిధులు కేటాయిస్తుండగా నేడు దానిని కుదిస్తూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయిస్తున్నారు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రం ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి చట్టాలని దశలవారీగా నిధులను కుదిస్తుంది, కావున ఉపాధి చట్టం పాత పద్ధతితో కొన సాగించాలని ఉపాధి కార్మికులందరూ ఐ టి యు సంఘం అధ్వర్యంలో ఐక్యంగా పోరాడి ఉపాధి హామీ చట్టం కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో మెట్లు కూలీలు, పి ఉదయ్ కుమార్, ఎస్ రాందాస్, ఈ సదా పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో రేషన్ డిపోలను తాసిల్దార్ శ్రీనివాసరావు తనిఖీ



**గొలుగొండ , జూన్ 13 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలంలో ఉన్న జోగంపేట 12,ద్వారకానగరం14, కొత్త మల్లంపేట 17,రేషన్ డిపోలను గొలుగొండ తహసీల్దార్ శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలలో సరుకుల పంపిణీ విధానం, నిల్వలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.రేషన్ సరుకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని డీలర్లకు సూచించారు. అలాగే రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ నిర్వహించాలని సంబంధిత అధికారులకు, డీలర్లకు తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశించారు

## పోలిపాకలో మహిళల, రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం



**కూనవరం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** కూనవరం మండలం పోలిపాక గ్రామంలో శనివారం మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు, కూనవరం ఎస్సై బి. రామకృష్ణ పాల్గొని గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. మహిళలపై వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు వంటి ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సేవలు, అత్యవసర సహాయ నంబర్ల గురించి వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి ప్రయాణించరాదని అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై పోలీసు అధికారుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

# శరవేగంగా చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు..చెరువుల పరిశీలన



**ఆనందపురం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గంలో గ్రామీణాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ చేపడుతున్న చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం అతని ప్రతినిధి నాయకులు చిక్కాల విజయ్ బాబు ఆనందపురం మండలంలోని గండిగుండం గ్రామంలో గౌరువాని చెరువు, ఆనందపురం గ్రామంలోని పూర్లవాని చెరువుల వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల సుందరీకరణ, ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి వేదికలు, పచ్చదనం పెంపు చర్యలు, ఇతర సౌకర్యాల నిర్మాణ పురోగతిని ఆయన సమీక్షించారు. పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వర్గాలకు సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనల మేరకు ఈ చెరువులను ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో పనులు కొనసాగుతున్నాయని విజయ్ బాబు తెలిపారు. చెరువుల అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం, నడకకు అనువైన ప్రదేశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో వేగంగా కొనసాగుతున్నందుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని, భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపాలన్నదే లక్ష్యమని ఆయన అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, శొంట్యాం పీఏసీఎస్ అధ్యక్షులు గంరెడ్డి సోమునాయుడు, మదపాడ శ్రీను, శ్రీనివాసు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజు, సురాల సత్యవర ప్రసాద్, ఎంపీటీసీ కృష్ణ, మహంతి శివాజీ, షిణగం రామారావు, లొడగల వెంకటరమణ, అంగటి రాము, రెడ్డి బాబు, నర్సింగరావు, లక్ష్మణమూర్తి, కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్‌కు సన్నద్ధం

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** జిల్లాలో ఈనెల 15వ తేదీ నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేసింది. సోమవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు సర్ ఎన్యుమరేషన్ జరగనున్నది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల 1,980 పోలింగ్ బూత్‌లలో 20.23 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక బూత్ లెవెల్ అధికారి (బీఎల్‌వో) ఉంటారు. బీఎల్వోలు తమ పరిధిలో ఓటర్ల ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారు. గత నెలాఖరు వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు రెండు ఫారాలు అందజేస్తారు. ఫారాలు ఎలా నింపాలి?...అనేది వివరిస్తారు. ఆ ఫారాలు నింపి వచ్చే నెల 14వ తేదీలోగా బీఎల్‌వోలకు అందజేయాలి. అవి పూరించి బీఎల్‌వోకు ఇచ్చినప్పుడు రెండోది రశీదుగా ఓటరుకు తిరిగి ఇస్తారు. బీఎల్‌వో వెళ్లినప్పుడు ఇంటికి తాళం వేసి ఉంటే ఇంటి గేటులో ఉంచడం లేదా పక్కనున్న ఇంట్లో ఇవ్వడం చేస్తారు. తాళం వేసిన ఇంటికి బీఎల్‌వో మూడుసార్లు వెళతారు. అలాగే ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదుచేసి అప్‌లోడ్ చేసిన తరువాత దాని కాపీలు అందజేసే సదుపాయం కూడా ఉంది. ఓటర్ల నుంచి సేకరించిన ఫారాలను అసెంబ్లీ ఎలకో?ట్రరల్ అధికారికి అందజేస్తే దాని ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందిస్తారు. ఏదేమైనా ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలి. లేకపోతే జూలై 21న ప్రచురితం కానున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు ఉండదు. కాగా జూలై 14వ తేదీ నుంచి పోలింగ్ బూత్‌లు హేతుబద్ధీకరణ నిర్వహిస్తారు. గరిష్ఠంగా ఒక బూత్‌లో 1,200 మంది ఓటర్లకు మించి ఉండరాదు. జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత 2002 ఓటర్ల జాబితాతో వివరాలు సరిపోక పోయినా, వ్యత్యాసం ఉన్నా ఓటర్లకు సంబంధిత ఈఆర్వో నోటీస్ ఇస్తారు. దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాలి. జూలై 21 నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు అభ్యంతరాలు సమర్పించుకునే అవకాశం ఉంది. ఇంకా జూలై 14వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారం అందించకపోతే ఫారం-6 ద్వారా పేరు నమోదుకు జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు సమయం ఉంది. జూలై 21 నుంచి సెప్టెంబరు 18వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబరు 22న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారు. జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు అన్ని ఏర్పాట్లుచేశామని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎల్‌వోలకు శిక్షణ పూర్తిచేశామని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి, బీఎల్ఏలను నియమించాలని సూచించామన్నారు. సర్‌కు సహకరించాలని కోరామన్నారు. అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అన్ని సూచనలు చేశామన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితాలో తమ పేరు ఉండేలా ప్రతి ఓటరు చూసుకోవాలన్నారు. సర్‌పై సందేహాలుంటే 1950కు కాల్ చేయాలన్నారు. ఇంకా ఈఆర్వో కార్యాలయం/కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్‌ను సంప్రతించాలన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు ఓటర్ల జాబితా స్వచ్ఛత, సమగ్రత కోసం ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిందన్నారు.

# సప్పర్ల ఆసుపత్రికి అంబులెన్స్ లేక ప్రజల అవస్థలు

## నెలరోజులుగా అత్యవసర సేవలు నిలిచిపోవడంతో ఆసుపత్రి ఎదుట గ్రామస్తుల ధర్నా



**గూడెంకొత్తవీధి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సప్పర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజులుగా ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఇతర ప్రాంతాలకు తరలించడం కష్టసాధ్యంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం అమ్మవారి దారకొండ, గాలికొండ పంచాయతీల ప్రజలు పెద్ద ఎత్తున సప్పర్ల ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఆసుపత్రికి వెంటనే ప్రత్యేక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ప్రజల కథనం ప్రకారం, సప్పర్ల ఆసుపత్రి పరిధిలోని అనేక గిరిజన గ్రామాలకు ఈ ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్య సేవా కేంద్రంగా ఉంది. అయితే అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి లేదా ఇతర వైద్య కేంద్రాలకు బస్సులు, ప్రైవేటు వాహనాల్లో తరలించాల్సి వస్తోంది. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, ప్రమాద బాధితులు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు సమయానికి వైద్యం పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండటంతో అంబులెన్స్ సేవలు అత్యంత కీలకమని, అంబులెన్స్ లేకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గాలికొండ మాజీ సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు మాట్లాడుతూ, రెండు పంచాయతీల పరిధిలోని వేలాది మంది ప్రజలు సప్పర్ల ఆసుపత్రిపైనే ఆధారపడుతున్నారని అన్నారు. నెల రోజులుగా అంబులెన్స్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు గుర్తించి వెంటనే కొత్త అంబులెన్స్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో అమ్మవారి దారకొండ, గాలికొండ పంచాయతీల ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "సప్పర్ల ఆసుపత్రికి వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేయాలి – గిరిజనుల ప్రాణాలను కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు. ప్రజల సమస్యను ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఒరిస్సాలో ఏపీ, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ నేతలు

## గ్రామీణ అభివృద్ధి విధానాలపై పర్యటన





**ఒడిస్సా , జూన్ 13 ( మనం న్యూస్ ) :** జాతీయ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులు ఒడిశా రాష్ట్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అక్కడి గ్రామీణ ప్రాంతాలను సందర్శించి ప్రజల జీవన విధానం, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక స్వపరిపాలన వ్యవస్థ అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై అధ్యయనం చేశారు .అనంతరం నాయకులు పూరి జగన్నాథ్ ఆలయం లో శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు అనంతరం ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోణార్క్ సూర్య ఆలయం తో పాటు కోణార్క్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రాలను సందర్శించి అక్కడి చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి పసులూరి నరేంద్ర (ఖమ్మం జిల్లా)ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి(కర్నూలు జిల్లా)తెలంగాణ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుస్కూరు అశోక్ రావు (కరీంనగర్ జిల్లా)సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి (విశాఖ జిల్లా)ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేపు రామకృష్ణ నాయుడు(శ్రీకాకుళం జిల్లా)వై.వినోద్ రాజు (అనకాపల్లి జిల్లా )వానపల్లి ముత్యాల రావు (విశాఖ జిల్లా)కొత్తపు ముని రెడ్డి (కడప జిల్లా)సింగం శెట్టి సుబ్బ రామయ్య(కడప జిల్లా)గోగినేని వసుధ (గుంటూరు జిల్లా)సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (ఒంగోలు)గౌరవ సలహాదారు వీరభద్రఆచారి(ఒంగోలు)చిత్తూరు ,శ్రీకాకుళం జిల్లా ల పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయయాదవ్(చిత్తూరు)భానోజీ నాయుడు (శ్రీకాకుళం)అనంతపురం ,విశాఖ ,పచ్చిమ ,తూర్పు గోదావరి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయలముత్యాలు(అనకాపల్లి)వెంగమ నాయుడు (అనంతపురం)లక్ష్మణ్ రావు (పశ్చిమ గోదావరి)ఎన్వీ సుబ్బా రావు (కోన సీమ జిల్లా)సర్పంచుల సంఘం మరియు పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్(అనంతపురం),గోపి రెడ్డి వెంకటేష్ (నెల్లూరు)నాగేంద్ర రెడ్డి (నెల్లూరు)యలవర్తి లక్ష్మి (బాపట్ల జిల్లా)బుచ్చిరాజు (కోన సీమ)ప్రసాద్ (తూర్పు గోదావరి జిల్లా)రౌతు శ్రీనివాస్ (శ్రీకాకుళం జిల్లా) పాల్గొన్నారు.

## బిఎల్ఓ లను ప్రకటించిన కాంగ్రెస్




**అనకాపల్లి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ జిల్లా లో వున్న అన్ని నియోజకర్గాల్లోనూ వున్న సమన్వయ కర్తలకు బి ఎల్ ఓ లను ప్రకటించారు.ఏఐసీసీ సూచన మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలు మేరకు అన్ని నీయోజక వర్గాలలో బూత్ స్థాయి కమిటీ లు ద్వారా కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేసే దిశ గా ప్రయత్నం చేస్తాం అని, రానున్న రోజోలలో అన్ని నియోజకర్గాల్లోనూ పర్యటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలూ అనకాపల్లి మల్లపురెడ్డి కోటేశ్వర రావు, యలమంచిలి తనకాల అనంతరావు, చోడవరం కామిరెడ్డి పాత్రుడు నాయుడు, మాడుగుల పడాల కొండల రావు, నర్సీపట్నం కచల్ల చినబాబు, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కే సత్య నారాయణ, తుట్ట రమణ, గుణబాబు.అనకాపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టమూరీ నూక అప్పారావు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం

**మాడుగుల , జూన్ 13 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఎండకాసింది. ఆ తరువాత ఒక్కసారిగా వాతావరణ ంలో మార్పు వచ్చింది. ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులు ప్రారంభమయ్యాయి. తేలికపాటి జల్లులు, గాలులతో ఆరంభమై క్రమేపీ జోరందుకుని ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈదురు గాలులకు మాడుగులలో పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై చెట్టు కొమ్మ విరిగిపడింది. దీంతో భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

మాడుగుల రోడ్డులో ఐరన్ ఫ్లెక్సీ రోడ్డుపై విరిగిపడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మూలమాంబ కాలనీకి వెళ్లే మార్గంలో చెట్టు కొమ్మ విరిగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అనంతరం విరిగిపడిన చెట్టుకొమ్మల ను తొలగించారు. కేజేపురంలో తాటిచెట్టు, పలు చోట్ల చెట్లు విద్యుత్ స్తంభాలపై పడడంతో స్తంభాలు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ తీగలు తెగిపోయాయి. వంటర్లపాలెంలో ఓ రైతు పొలంలోని విద్యుత్ స్తంభం విరిగిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌తో సహా పొలంలో పడిపోయింది. ఈదురు గాలుల బీభత్సానికి చీడికాడ మండలం అప్పలరాజుపురం నుంచి మాడుగుల వచ్చే 33 కేవీ విద్యుత్ లైనులో విద్యుత్ స్తంభాలు పడిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడంతో మాడుగులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

# మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై మహిళల మండిపాటు


- హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్నాథ్ పై మహిళలు సీరియస్
- మాజీ గుడ్డు మంత్రి జాగ్రత్త, లేకపోతే గుడ్డు పగిలితాదంటూ గుడ్లు పగలగొట్టిన మహిళలు

**పాయకరావుపేట , జూన్ 13 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర హోంమంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ పై మహిళలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హోంమంత్రి అనిత నివాసం వద్ద మహిళలు గుడ్లు పగలగొట్టి నిరసన వ్యక్తం చేసి అనంతరం పాత్రికేయలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూమాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేశారు.. ఆ వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.రాష్ట్ర హోం శాఖ మంత్రిగా అనిత ఎంతో కష్టపడి పని చేస్తున్నారు. గతంలో ఏ హోం మంత్రి పని చేయని విధంగా, హోం మంత్రి అనిత పనిచేస్తున్నారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనం అమర్నాథ్ సొంత డబ్బులతో కొన్నట్టుగా బిల్డప్ ఇస్తున్నారు. ఆ బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలో, సీఎం చంద్రబాబు ఉన్న సమయంలోనే కొన్నారు. ఎవరు మంత్రిగా ఉంటే వారు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వాడుతారు. గుడివాడ గుడ్డు మంత్రి పదే పదే హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. నోరు అదుపులో పెట్టుకోకపోతే, మేమంటే ఏంటో చూపిస్తాను. హోం మంత్రి అనిత పాయకరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, టాయ్ ఫ్యాక్టరీ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. రెండు సంవత్సరాల కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలో 1,150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు. మహిళలను గౌరవించడం నేర్చుకోండి.ఎన్డీఏ ప్రభుత్వం అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తుంది. విధ్వంస పాలన పై మా అనితమ్మ పోరాటం చేశారు. వీర వనిత మా అనిత అన్నారు.అనకాపల్లి జిల్లా టిడిపి మహిళా నాయకురాలు రమాకుమారి మాట్లాడుతూ మంత్రి అనిత పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము ఖండిస్తున్నాము. మీ ఇంట్లో మీ అమ్మ, మీ భార్య కూడా మేకప్ వేసుకుంటారు కదా.



మహిళలంటే వైసిపి నాయకులకు ఎప్పుడు చిన్న చూపే.టిడిపి మహిళలను గౌరవిస్తుంది. ఇంకోసారి మా అనితమ్మ కోసం అసభ్యకరంగా మాట్లాడితే గుడ్డు పగిలిపోయిదాదన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, మాట్లాడుతూ. మంత్రి అనిత పై వ్యక్తిగత ఆరోపణలు ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలా మాట్లాడితే తిరుగుబాటు తప్పదు.మహిళలను గౌరవించకపోవడం వలన 151 సీట్లు నుండి 11 సీట్లకు వచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని హోం మంత్రి అనిత రాష్ట్రస్థాయిలో గుర్తుకు తీసుకొచ్చారు.గింజల లక్ష్మణరావు టిడిపి నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు రెండు సంవత్సరాలు కాలంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. ఎంతో కష్టపడుతున్న అనితమ్మ కోసం మాట్లాడడం చాలా దుర్మార్గం. దళిత మహిళలు అంటే మీకు లోకువ.మీ ఇంట్లో కూడా అక్క అమ్మ మహిళలు ఉన్నారు కదా. వైసీపీ నాయకులు ప్రవర్తన మార్చుకోండనన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ మహిళా నేతలు మునీష, నాగలక్ష్మి మాట్లాడుతూవిజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు.ముందు చూపుతోనే ఎక్కువ మంది పిల్లలను కనమని చెబుతున్నారు. చంద్రబాబు మాటలను కూడా వ్యంగ్యంగా వక్రీకరిస్తున్నారు. గుడ్డు మంత్రి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. లోకేష్ కాలు గోరు కూడా సరిపోవు అమర్నాథ్.మీరు మంత్రిగా పనిచేసినప్పుడు కోడిగుడ్డు కంపెనీ, పానీపూరి కంపెనీలు తీసుకొచ్చారు.మహిళలు మేకప్ వేసుకుంటే తప్పా. మా హోమ్ మంత్రి అనిత టీచర్ గా పని చేశారు. నేడు మహిళా లోకం మా హోం మంత్రి ని ఆదర్శంగా తీసుకుంటున్నారు. గుడివాడ అమర్నాథ్ అంటే ఎవరికీ తెలియదు.. గుడ్డు మంత్రి అంటేనే తెలుస్తుంది. మీ అమ్మ వేసుకున్న మేకప్ నుండి మీ ఇంటికి పుట్టి పెట్టుకున్నారా. తల్లిని చెల్లిని కూడా జగన్ గౌరవించలేదు. ఆయన బాటలోనే మీరు కూడా వెళుతున్నారు. మహిళలను గౌరవించడం నేర్చుకోండన్నారు. పిఎసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్ అధికారులు ఉన్నప్పుడు కోడుగుడ్డు వ్యాపారం, ఇప్పుడు పుట్టి వ్యాపారం చేస్తున్నారు.ఇప్పుడు వ్యాపారం ఎలాగుంది అన్న. ఎవ్వరు అధికారంలో ఉంటే వారు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు వాడుతారు. లేడీస్ సింగం మా అనితమ్మ.మా అనితమ్మ పాలనను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు.

# ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు




**అనకాపల్లి / చీడికాడ , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన టీ లావణ్య. టి దివ్యశ్రీ. బిహారిక. కే లావణ్య. ఎం లిఖిత. అత్యధిక మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అవడంతో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి బివి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఒకే పాఠశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక ఇవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.

# మన్యంలో పతనం అవుతున్న వైసిపి!???

**- హుకుంపేటలో వైసిపికి భారీ షాక్**
**- గడ్డికించుమండలో టిడిపిలోకి మాజీ సర్పంచులు**
**- ఏజెన్సీలో వైసిపి పతనం తప్పదు : దొన్నుదొర**



**అల్లూరి జిల్లా / హుకుంపేట , జూన్ 13 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పేరు చెబితేనే వైసీపీకి కంచుకోటగా వినిపించేది. టిడిపి సునామీలో సైతం అల్లూరి జిల్లాలోని పాడేరు అరకు నియోజకవర్గం లో వైసీపీ అభ్యర్థులు జండా ఎగరవేశారు. అంటే ఏజెన్సీ ప్రాంతంలో వైసిపికి ఎంత పట్టు ఉందో ఇట్టే అర్థమవుతుంది. అటువంటిది ప్రస్తుతం వైసీపీ పార్టీకి ఆ పార్టీలో ఉన్న సర్పంచులు సీనియర్ నేతలు కార్యకర్తలు భారీ షాక్ ఇస్తున్నారు. వైసీపీని వీడనాడి తెలుగు దేశం పార్టీలో కలుస్తుండగా. కొన్నిచోట్ల చాప కింద నీరులా జనసేన సైన్యం రోజురోజుకు పెరుగుతుంది. అల్లూరి సీతా రామరాజు జిల్లా హుకుంపేట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని రాజకీయ షాక్ తగిలింది. నియోజకవర్గంలో వైసిపి క్రమంగా బలహీనపడుతోందనే సంకేతాల మధ్య శనివారం మండల పరిధిలోని గడ్డికించుమండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపికి చెందిన పలువురు కీలక నాయకులు, మాజీ సర్పంచులు తమ అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి విజయనగరం జోనల్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డికించుమండ మాజీ సర్పంచ్ వార్తన ఈశ్వరమ్మ, బారమస్సు మాజీ సర్పంచ్ లకే రూపాదేవి, మాజీ సూపర్ సర్పంచ్ బెటికేరి మత్స్యరాజుతో పాటు పలువురు నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దొన్నుదొర వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతో సర్పంచులుగా ఎన్నికైనా, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. పంచాయతీల అభివృద్ధి కోసం అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులుగా బాధ్యతలు నిర్వహించినప్పటికీ ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాభివృద్ధి పనులకు అవకాశాలు ఏర్పడుతున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో దొన్నుదొర నాయకత్వంలో టిడిపిలో చేరినట్లు వెల్లడించారు. అనంతరం అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొర మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో వైసిపి పతనం ప్రారంభమైందని అన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రతినిధులను వైసిపి నాయకత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి, స్థానిక సంస్థల బలోపేతానికి టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పార్టీని విశ్వసించి చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, తెలుగు యువత, తెలుగు మహిళా విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ చేరికలతో హుకుంపేట మండలంలో టిడిపి మరింత బలోపేతమైందని, రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## వేటకు వేళాయె..నేటి అర్ధరాత్రి నుంచి సముద్రంలోకి బోట్లు

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కేంద్రం ప్రభుత్వం విధించిన 61 రోజుల వేట నిషేధం ఆదివారం అర్ధరాత్రితో ముగుస్తుంది. ఆ మరుక్షణమే బోట్లతో వేటకు వెళ్లడానికి సరంజామా సర్దుకున్నారు. ఈసారి డీజిల్ ధరలు పెరగడం, రేషన్ విధించడంతో వారం రోజులే వేటకు వెళ్లి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. గతంలో పెద్ద పెద్ద బోట్లు రెండు వారాలు సముద్రంలో ఉండి వేట సాగించేవి. ఇందుకోసం ఐదు వేల లీటర్ల డీజిల్ పోయించుకునేవారు. పశ్చిమ ఆసియా దేశాల యుద్ధ ప్రభావం వల్ల డీజిల్ సరఫరాపై కేంద్రం ఆంక్షలు విధించింది. రహదారులపై ప్రయాణించే వాహనాలకు రోజుకు 200 లీటర్లు మాత్రమే ఇవ్వాలని తాజాగా ఆదేశించింది. చేపల వేటకు వెళ్లే బోట్లకు ఎంత ఇవ్వాలనేది స్పష్టం చేయకపోయినా బంకు యజమానులు మాత్రం బోటుకు వేయి లీటర్ల కంటే ఎక్కువ ఇవ్వలేమని ప్రకటించి, ఆ మేరకు సరఫరా చేస్తున్నారు. గతంలో ఆయిల్ కంపెనీలు బంకులకు ఎన్ని ట్యాంకర్లు కావాలంటే అన్ని పంపించేవి. ఇప్పుడు పరిమితంగా ఇస్తున్నాయి. ఫిషింగ్ హార్బర్‌లో ఒక బంకుకు రోజుకు 40 వేల లీటర్ల ట్యాంకునే పంపుతున్నారు. దాంతో బోటుకు వేయి లీటర్ల చొప్పున రోజుకు 40 బోట్లకు డీజిల్ ఇస్తున్నారు. ఒక్కో బోటు సగటున రోజుకు 100 నుంచి 300 లీటర్ల డీజిల్ వినియోగిస్తుంది. ఈ లెక్కన వేయి లీటర్లతో ఏ బోటు వేటకు వెళ్లినా వారం రోజుల్లోనే వెనక్కి రావలసి ఉంది. గతంలోలా డీప్ సీ ఫిషింగ్‌కు వెళ్లి, రెండు వారాల వాయేజ్ చేయడానికి అవకాశం లేదు. వారం రోజులకే వెనక్కి వచ్చి, మళ్లీ డీజిల్ పోయించుకొని మరోసారి వేటకు వెళ్లాల్సిన పరిస్థితి. యుద్ధానికి ముందు డీజిల్ ధర లీటరు రూ.99 ఉండేది. ఇప్పుడు అది రూ.105.61కు చేరింది. అంటే సుమారు లీటరుకు ఏడు రూపాయలు పెరిగింది. రోజుకు 300 లీటర్లు ఉపయోగించే బోటుపై డీజిల్ భారం రూ.2 వేలు అదనంగా పడుతోంది. ప్రభుత్వం లీటరుపై తొమ్మిది రూపాయలు రాయితీ ఇస్తుంది. మర పడవలకైతే నెలకు మూడు వేల లీటర్లు, ఇంజన్ బోట్లకు అయితే 300 లీటర్ల డీజిల్‌కు ఈ రాయితీ ఇస్తుంది. అంతకు మించి ఉపయోగిస్తే ఆ భారం బోట్ల యజమానులే భరించాలి. డీజిల్ భారం రోజుకు రూ.2 వేలు పెరగడం, అడిగినంత డీజిల్ ఇవ్వకపోవడంతో సగం బోట్లు మాత్రమే వేటకు సిద్ధమయ్యాయి. హార్బర్‌ను కేంద్రంగా చేసుకుని మరపడవలు 687, ఇంజన్ బోట్లు వేయి వరకు ఉన్నాయి. వీటిలో సగమే ఆదివారం రాత్రి వేటకు వెళుతున్నాయి. సోమవారం అమావాస్య. సాధారణంగా ఎదురు అమావాస్య అని శుభకార్యాలు చేపట్టరు. అందులోను ఇది సీజన్ ప్రారంభం కాబట్టి చాలా మందికి సెంటిమెంట్ ఉంటుంది. అయితే సముద్రంలో అమావాస్య, పౌర్ణమి రోజుల్లో బాగా చేపలు లభిస్తాయని, అందుకని సెంటిమెంట్లు పక్కన పెట్టి వేటకు వెళుతున్నామని ఏపీ మరపడవల సంఘం కార్యదర్శి బాలాజీ తెలిపారు.

## ముంచింగి పుట్టు సంతలో మౌలిక సదుపాయాల కోసం గిరిజనుల ఆగ్రహ ధర్నా



**ముంచంగిపుట్టు , జూన్ 13 ( మనం న్యూస్ ) :** వేలాది గిరిజనుల జీవనాడి అయిన ముంచింగి పుట్టు సంతలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు భారీ నిరసన, ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం మండిపడుతూ. "గిరిజన అభివృద్ధి కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుం టుంది. కానీ ప్రతి శనివారం వేల మంది వచ్చే ముంచింగి పుట్టు సంతలో ఒక్క మంచినీటి ట్యాప్ లేదు, ఒక్క మరుగుదొడ్డి లేదు. ఇదా అధికారులారా మీరు చూపిస్తున్న అభివృద్ధి? ఇది అభివృద్ధి కాదు, ఇది నిర్లక్ష్యానికి పరాకాష్ట!" అని నిలదీశారు.ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, మరుగుదొడ్లు లేక మా తల్లులు, అక్కలు, చెల్లెళ్లు చెట్ల చాటున, పొదల చాటున పరుగులు పెట్టే దుస్థితి నేటికీ ఉందని ఆయన కన్నీటి ఆవేదన తెలియజేశారు. ఒక ఆడబిడ్డ ఆత్మగౌరవం కన్నా మీ లెక్కల్లో కోట్లు విలువైనవా? సిగ్గుపడండి అధికారులారా!" అని ఆయన ప్రశ్నిం చారు.వేల మంది వచ్చే సంతకు శాశ్వత షెడ్లు నిర్మించాలి , ప్రతి అడుగులో స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులో ఉంచాలి , మహిళల కోసం ప్రత్యేక సులభ్ కాంప్లెక్స్, మరుగుదొడ్లు నిర్మించాలి ,వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక విశ్రాంతి స్థలాలు ఏర్పాటు చేయాలి,గిరిజన సంతల ఆధునీకరణకు ప్రత్యేక నిధులు వెంటనే కేటాయించాలని కోరారు. "మాకు పథకాలు వద్దు, ప్రకటనలు వద్దు! మాకు కావాల్సింది కనీస మానవ హక్కు! ఈరోజు మీరు మా గొంతును చిన్నచూపు చూస్తే, రేపు ప్రతి గిరిజన గ్రామం నుండి గర్జన వినిపిస్తుంది! ఏసి గదుల్లో కూర్చుని 'గిరిజన అభివృద్ధి' అని సభలు పెట్టడం మానేయండి. మాటలు కాదు – ముంచింగి పుట్టు సంతలో రేపటి నుండే పనులు మొదలవ్వాలి!" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసనకు సంతకు వచ్చిన గిరిజనులు, రైతులు, వ్యాపారులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలిపారు. "జై గిరిజన! జై జై గిరిజన!" నినాదాలతో సంత ప్రాంతం దద్దరిల్లింది.ప్రభుత్వం వెంటనే స్పందించి, సంతలో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల కార్యదర్శి మఠం రమేష్ పడాల్, విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్, లబ్బుడు ప్రకాష్ రావు, శంభు కృష్ణ పడాల్, బొంజు బాబు పాల్గొన్నారు.

# నేడు నూకాలమ్మ తల్లి మాస ఉత్సవం



**భీమునిపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా 14 వ తేదీ ఆదివారం మాస ఉత్సవం నిర్వహిస్తున్నట్లు స్టీరింగ్ కమిటీ సభ్యులు మరోజు గొల్లబాబు, శిల్లా కరుణాకర్ రెడ్డి, గంటా నూకరాజు, గాడు యశ్వంత్, ఉసిరికల తాతాజీ తెలియచేసారు. ఈ సందర్భంగా ఉత్సవ గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారం తో ఆదివారం సాయంత్రం స్థానిక గంటస్తంభం స్టేజీ వద్ద మ్యాజిక్ షో, డోనాల్డ్ డక్, మాట్లాడే బొమ్మ, ట్రాక్ సింగర్స్, సినీ గీతాల స్టేజీ షో ఏర్పాటు చేయడం జరిగిందని పురజనులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అసంపూర్తి దారితో అవస్థలు

**రావికమతం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రం నుంచి గుడ్డిప వరకు రహదారి రాళ్లు తేలి దారుణంగా ఉండడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాపోతున్నారు. మండలంలోని రావికమతం నుంచి తోటకూరపాలెం వరకు ఉన్న ఆర్ఈసీ రోడ్డు 16 కిలో మీటర్ల మేర ఉంది. రావికమతం, దాసరయ్యపాలెం, గుడివాడ, పిల్లవానిపాలెం, గొంప, గుడ్డిప, తట్టబంద, తోటకూరపాలెం తదితర 20 గ్రామాలకు ఇది ప్రధాన రహదారి. ఇటు అనకాపల్లి, కశింకోట, మాకవరపాలెం, రావికమతం మండలాలను కలిపే ఈ రోడ్డుపై క్వారీ లారీలు, మెటల్ రాళ్ల లారీలు, సరుగుడు లోడుల లారీల భారీ లోడుతో వెళ్లడంతో పూర్తిగా ధ్వంసమైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చొరవతో ఆర్ఈసీ రోడ్డు అభివృద్ధికి రూ.మూడు కోట్లు మంజూరయ్యాయి. దీంతో 2026 జనవరిలో రావికమతం నుంచి గుడ్డిప వరకు ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రావికమతం నుంచి గుడ్డిప వరకు మెటల్ పరిచారు. ఆపై రెండు లేయర్ల తారు నిర్మాణం చేయాల్సి ఉండగా పశ్చిమాసియా యుద్ధం కారణంగా తారు ధర అమాంతం పెరిగింది. దీంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. ప్రస్తుతం రాళ్లు తేలిన రహదారిలో ప్రయాణం నరకప్రాయంగా ఉంది. ఈ రోడ్డు ఎప్పటికి పూర్తవుతుందో అర్థంకాని పరిస్థితి ఉంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# యూనిఫాంలో జిల్లా విద్యా శాఖ అధికారి..అభినందించిన విద్యా శాఖ మంత్రి

**చోడవరం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఏపీలో కొత్త విద్యా సంవత్సరం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ వేసవి సెలవుల తర్వాత తిరిగి తెరుచుకున్నాయి. ఎక్కడ చూసినా విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్న దృశ్యాలే కనిపించాయి. ఇదే క్రమంలో అనకాపల్లి జిల్లాలోని ఓ స్కూల్లో మాత్రం ఓ అరుదైన దృశ్యం కనిపించింది. ఈ దృశ్యం ఆ పాఠశాలలో విద్యార్థులకు అంత వింతగా అనిపించకపోయినా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కదిలించింది. అనకాపల్లి జిల్లా చోడవరంలోని మోడల్ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు సందర్శించారు. పాఠశాలలు తిరిగి తెరుచుకున్న సందర్భంగా అక్కడి విద్యార్థులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసేందుకు ఆయన ఈ రెండు స్కూల్లకు వెళ్లారు. అయితే ఆయన సాధారణ దుస్తుల్లో కాకుండా స్కూలు విద్యార్థులు ధరించిన యూనిఫామ్ ను కుట్టించుకుని, వేసుకుని మరీ వెళ్లారు. దీంతో డీఈవో స్కూలు యూనిఫామ్ లో ఉన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి.దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ లో స్పందించారు. "ఐక్యత– క్రమశిక్షణకు చిహ్నమైన యూనిఫామ్ ధరించిన విద్యార్థుల్లో తానూ ఒకరై అందరికీ ఆదర్శంగా నిలిచిన అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడుకి అభినందనలు. వేసవి సెలవుల అనంతరం పునః ప్రారంభం అయిన చోడవరం మోడల్ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌కు యూనిఫామ్ ధరించిన డీఈవో, విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రార్థనలో పాల్గొని, ప్రతిజ్ఞ చేయడం స్ఫూర్తిదాయకం." అంటూ లోకేష్ ఆయన్ను అభినందించారు.



"మనబడి – మన పండగ" కార్యక్రమంలో భాగంగా చోడవరంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ఫైవ్ స్టార్ చాక్లెట్లు, ఆపిల్స్ అందించి ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన, ఆధునిక విద్యను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇటీవల ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ హైస్కూల్లో చేరిన విద్యార్థులతో ప్రత్యేకంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు, ప్రతిభాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ను తన సొంత ఖర్చుతో కుట్టించుకొని, అదే యూనిఫామ్ ధరించి విద్యార్థుల మధ్య ఒక విద్యార్థిలా కలిసిమెలసి పాల్గొన్నారు. ఈ దృశ్యం విద్యార్థులను మాత్రమే కాకుండా ఉపాధ్యాయులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల గౌరవం, అనుబంధం పెంపొందించాలనే ఆయన సంకల్పానికి ఇది నిదర్శనంగా నిలిచింది.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

**ముంచంగిపుట్టు , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి గ్రామ పంచాయతీ లోని యువత క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు జనసేన నాయకులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ఆర్.శ్రావణ్ కుమార్,తెలుగు దేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు ఏం. చిన్ని బాబు కలిసి వాలీబాల్ కిట్‌ను అందజేశారు.యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు.క్రీడాకారులు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన



కార్యదర్శి జి సతీష్ కుమార్,మాజీ వార్డు నెంబర్ కె రామారావు,గ్రామ యువత పాల్గొన్నారు

# సిహెచ్‌సి లో రక్తదాన శిభిరం

**భీమునిపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) లో శనివారం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి ఫణి కుమార్ తెలియచేసారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఈ రక్త దాన శిభిరం లో దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు. వీరికి బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం ఘోష హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు వైద్య అధికారి



డా. హేమలత, సి హెచ్ సి వైద్యాధికారి ఫణి కుమార్, వైద్యులు వినయ రాజా, కళ్యాణ్ శ్రీనివాస్, గోవింద్, హెడ్ నర్స్ వినూత కుమారి తదితరులు పాల్గున్నారు.

# క్యాంపస్‌లో కలకలం

- ఉద్యోగాల పేరిట ఏయూ..ఉద్యోగుల దందాపై అధికారుల ఆరా
- మరోవైపు డబ్బులు ఇచ్చిన అభ్యర్థులకు దళారుల ఫోన్లు
- డబ్బులు ఇచ్చేస్తాం...ఈ వ్యవహారం ఇంతటితో వదిలేయాలంటూ వేడుకోలు

**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉద్యోగాల పేరుతో కొంతమంది ఉద్యోగులు వసూళ్లకు పాల్పడిన వ్యవహారం క్యాంపస్‌లో కలకలం రేపుతోంది. ఈ ఉదంతంపై 'ఏయూలో ఉద్యోగాల పేరిట వంచన' శీర్షికన శనివారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై వర్సిటీ అధికారులు ఆరా తీయడంతో డబ్బులు వసూలు చేసిన ఉద్యోగుల గుండెల్లో గుబులు మొదలైంది. ఈ వ్యవహారం బయటకు ఎలా వచ్చిందో తెలుసుకునేందుకు యత్నిస్తున్నారు. తమకు డబ్బులు చెల్లించిన అభ్యర్థులకు దళారులు ఫోన్లు చేసి 'మీ డబ్బులు వెనక్కి ఇచ్చేస్తాం, ఈ విషయాన్ని బయటకు రాకుండా చూడండి' అని కోరుతున్నారు. కాదని రోడ్డెక్కితే 'మాతోపాటు మీరు ఇబ్బందులు పడతారు' అంటూ బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. ఉద్యోగాల పేరుతో వసూళ్లకు పాల్పడిన వ్యవహారంపై అధికారులు శనివారం స్పందించారు. దీనిపై ఇప్పటివరకూ తమకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రాంబాబు తెలిపారు. ఎవరైనా ఈ తరహా చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశ్వవిద్యాలయం పేరును దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా తమను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇటువంటి చర్యలను ఎంతమాత్రం సహించబోమని, వర్సిటీ ఉద్యోగుల పాత్ర ఉన్నట్టయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్సిటీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఖాళీలు ఉంటే వాటిని ప్రముఖ దినపత్రికల్లో నోటిఫికేషన్లు ద్వారా, ఏయూ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే దళారులు, మధ్యవర్తులను నమ్మి నిరుద్యోగులు ఎవరూ మోసపోవద్దన్నారు.

# పారిశుధ్య నిర్వహణ ఘోరం

**ఎలమంచిలి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** పట్టణంలో పారిశుధ్య నిర్వహణ ఘోరంగా ఉంది. మునిసిపల్ అధికారులు ఆపరేషన్ క్లీన్‌స్వీప్ పేరుతో ఫొటోలకు ఫోజులిస్తూ హడావిడి చేస్తున్నారే తప్ప పరిశుభ్రతపై దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నగరాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆపరేషన్ క్లీన్‌స్వీప్ పేరిట ప్రతిష్ఠాత్మకంగా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా గత నెల 23 నుంచి అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఎలమంచిలిలో మాత్రం అధికారులు ఆపరేషన్ క్లీన్‌స్వీప్ పేరుతో హడావిడి చేసి ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను గాలికి వదిలేయడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. పట్టణంలో ఏ వీధి చూసినా చెత్తాచెదారంతో అధ్వానంగా దర్శనమిస్తోంది. స్థానికులు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెడితే ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారే తప్ప పర్యవేక్షణ లేదనే వాదన వినిపిస్తోంది. కొత్తపేటలోని అపార్ట్‌మెంటు వద్ద ప్రధాన రోడ్డుపై గత మూడు రోజులుగా చెత్త పేరుకుపోయినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అలాగే మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలో రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. పట్టణంలో ప్రధాన వీధుల్లోనే ఈ దుస్థితి ఉంటే మిగతా చోట్ల పరిస్థితిని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి అవరోధంగా గొడ్డలి పార్టీ : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు




**గాజువాక , జూన్ 13 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో విధ్వంసాలే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీని శాశ్వతంగా బహిష్కరించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కార్యాలయం లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలి పార్టీ అవరోధంగా ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టీల్‌ప్లాంటు అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పుడు పట్టించుకోని వైసీపీ నేతలు...నేడు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన గొడ్డలి పార్టీని ఎంత దూరంగా ఉంచితే అంత మంచిదని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంటులో పదవీ విరమణ చేసిన కొంతమంది కార్మిక నేతలు...కర్మాగారంపై, కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రంగులు మార్చే కార్మిక నాయకులను దగ్గరకు రానివ్వరాదని కార్మికులకు పల్లా పిలుపునిచ్చారు. పదవీ విరమణ చేసిన కార్మికులు ప్లాంటు ప్రగతి కోసం పాటుపడాలని, అంతేగానీ చేటు చేసే విధంగా వ్యవహరించరాదన్నారు. ప్లాంటులో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన ప్రతి ఒక్కరికీ ఒకేవిధంగా నష్ట పరిహారంతో పాటు పర్మినెంట్ ఉద్యోగం ఇస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్‌లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, ఎండీ రఫీ, నాయకులు నల్లూరు సూర్యనారాయణ, మొల్లి పెంటిరాజు, బలగ బాలునాయుడు, గాంధీ, సత్యారావు, అడుసుమల్లి దీప్తి, శివప్రసాద్ పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ఎన్నాళ్లీ కష్టాలు ?



**అనకాపల్లి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** కౌలు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. సీసీఆర్‌సీ కార్డులు అందక ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. సొంత భూమి లేకపోయినా వేలాది మంది రైతులు కౌలుకు భూములు తీసుకొని వివిధ పంటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో 5.18 లక్షల మంది సాగుదారులున్నారు. వీరిలో 3.25 లక్షల మంది వరకు మాత్రమే సొంత భూమి ఉన్నవారు కాగా, మిగిలినవారంతా కౌలు రైతులే. కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం వల్ల పంట పెట్టుబడి సాయం, రుణాలు, బీమా, ప్రకృతి విపత్తుల పరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు చాలా మందికి అందడం లేదు. దీంతో ఈ ఏడాది కూడా కౌలు రైతులు ఆశలు పెట్టుకుని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో వరి, చెరకు, కూరగాయలు, పప్పుధాన్యాలు, వివిధ రకాల పంటల సాగును కౌలు రైతులు చేస్తుంటారు. ఎకరాకు రూ.15 వేలు నుంచి రూ.40 వేల వరకు కౌలు చెల్లించి సాగు చేస్తున్న రైతులు పెట్టుబడి వ్యయం పెరగడం, దిగుబడులు తగ్గడం, మార్కెట్ ధరలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**అందని సీసీఆర్‌సీ కార్డులు**

భూ యజమానులతో సమానంగా కౌలుదారులకు కూడా పథకాల లబ్ధిని చేకూర్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఏటా సాగుహక్కు పత్రాలు (సీసీఆర్‌సీ కార్డులు) జారీ చేస్తుంటుంది. అన్నదాతల అవగాహనా రాహిత్యంతో చాలామంది రైతులు వీటిని పొందలేకపోతున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తేనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు అందుతాయి. జిల్లాలో 60 నుంచి 75 వేల మందికిపైగా కౌలు రైతులు ఉన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలు గత ఏడాది కేవలం 6 వేల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకొని 5,373 మందికి మాత్రమే జారీ చేశాయి. వీరిలో 1,716 మంది కౌలు రైతులకు మాత్రమే రూ.7.92 కోట్లు రుణాలు మంజూరు చేసినట్టు వ్యవసాయాధికారుల నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు రైతులు ఇప్పుడిప్పుడే సన్నద్ధమవుతున్న తరుణంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ వేగవంతం చేయాల్సి ఉన్నా, ఆ విధంగా చేయడం లేదు. మరో 6 వేల కార్డులు జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఇప్పటి వరకు 10 శాతం కార్డులు కూడా జారీ కాలేదు. నిబంధనల ప్రకారం సీసీఆర్‌సీ కార్డు కౌలు రైతులకు అందజేయాలంటే భూ యజమాని కౌలుకు ఇచ్చినట్టు సాగుహక్కు అంగీకార పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో భూ యజమాని ఎటువంటి సంతకం పెట్టకపోయినా గుర్తింపు కార్డు ఇచ్చేవారు. కొత్త నిబంధనల ప్రకారం సంతకంతో పాటు ఇతర వివరాలు భూ యజమాని ఇవ్వాల్సి ఉండడంతో తిరస్కరిస్తున్నారు. భూ యజమానులు అంగీకరించకపోవడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, సాంకేతిక చిక్కుల కారణంగా అనేక మంది కౌలు రైతులు నమోదు కాకుండానే మిగిలిపోతున్నారు.

**బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు**

బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు గుర్తింపు కార్డులున్నా, రుణాల మంజూరులో ఆలస్యం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. విధి లేక అధిక వడ్డీకి ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తీసుకొని సాగు చేస్తున్నారు. పంట నష్టపోతే అప్పుల భారం మరింత పెరుగుతోంది. తుఫాన్లు, భారీ వర్షాలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్టపోయిన అనేకమంది కౌలు రైతులకు పరిహారం అందడం లేదు. భూమి యజమానుల పేర్లే అధికారిక రికార్డుల్లో ఉండడంతో ఆరుగాలం చమటోడ్చి సాగు చేసిన కౌలు రైతులు మాత్రం ప్రభుత్వం అందించే సాయానికి దూరమవుతున్నారు. పంటల బీమా ప్రయోజనాలు కూడా పరిమితంగానే అందుతున్నాయి. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కూలీల ఖర్చులు ఏటా పెరుగుతున్నాయి. మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో కౌలు రైతులు రెండు విధాలా నష్టపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు. కౌలు చెల్లింపులు, అప్పుల వడ్డీలు, కుటుంబ ఖర్చులు భరించలేక కొందరు రైతులు సాగును వదిలేసి, పారిశ్రామిక వాడల్లో దినసరి కూలీలుగా వెళ్లిపోతున్నారు. కౌలు రైతులకు పూర్తి స్థాయి గుర్తింపు, సులభ రుణాలు, పెట్టుబడి సాయం, పంట బీమా, ప్రకృతి విపత్తుల పరిహారం అందిస్తామని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు హామీలు గుప్పించడం పరిపాటిగా మారుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం వాటి అమలు విషయంలో జాప్యం చేస్తుండడంతో కౌలు రైతులు ప్రతి ఏడాది ఎదురు చూపులే మిగులుతున్నాయంటూ ఆవేదన చెందుతున్నారు.

# రక్తదానంతో మానవత్వం చాటుతున్న రింతాడ యువత

## ఒక్క గ్రామం నుంచి 38 మంది ప్రాణదాతలు..202 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన యువకులు






**గూడెంకొత్తవీధి , జూన్ 13 ( మనం న్యూస్ ) :** సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామ యువత రక్తదానంలో అరుదైన సేవా చరిత్రను సృష్టిస్తోంది. “రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి” అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ గ్రామానికి చెందిన యువకులు వందలాది మంది ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రింతాడ యువత చేస్తున్న సేవలు ప్రత్యేక ప్రశంసలు అందుకుంటున్నాయి. మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ యువత రక్తదానాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మలిచింది. గ్రామానికి చెందిన 38 మంది యువకులు ఇప్పటివరకు మొత్తం 202 సార్లు రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, క్లిష్టమైన ప్రసవాలు, తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి వెంటనే స్పందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. రక్తదానం విషయంలో యం. సోమేష్ కుమార్ 22 సార్లు రక్తదానం చేసి గ్రామంలో అత్యధిక రక్తదాతగా నిలిచారు. పాటి నూకరాజు, పోటుకూరి అర్జున్, సోమ్మెల మురళి, సాకెరి రాజేష్ కుమార్ తదితరులు కూడా పదికి పైగా సార్లు రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఐదు రక్తదాన శిబిరాలు నిర్వహించి మరింత మందిలో అవగాహన కల్పించడం విశేషం. రక్తదానం చేయడానికి పురుషులతో పాటు మహిళలు కూడా ముందుకు రావాలనే సందేశాన్ని ఇస్తూ వండలం రూప దుర్గ రక్తదానం చేసి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా బి నెగిటివ్, ఏబి పాజిటివ్ వంటి అరుదైన రక్త గ్రూపులకు చెందిన దాతలు కూడా గ్రామంలో అందుబాటులో ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఎంతో మేలు జరుగుతోంది. ప్రస్తుతం రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో రింతాడ యువత చేస్తున్న సేవలు మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని, ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడగలదనే విషయాన్ని తమ సేవల ద్వారా నిరూపిస్తున్నారు. రక్తదానంలో విశేష సేవలందిస్తున్న యువతను జీకే వీధి మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ దుమంతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుండటం అభినందనీయమని, రింతాడ యువత సేవాస్ఫూర్తి ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రక్తదానం అనే మహోన్నత సేవ ద్వారా ఎన్నో కుటుంబాల్లో ఆశలు నింపుతూ, మానవత్వాన్ని చాటుతూ రింతాడ యువత నిజమైన ప్రాణదాతలుగా నిలుస్తోంది. వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.




WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# జగన్ బయటకు వస్తే ఎందుకంత భయం

## వైసిపి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ



**విశాఖపట్నం , జూన్ 13 ( మనం న్యూస్ ) :** వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తే కూటమి ప్రభుత్వం ఎందుకు అంత భయపడుతుందని విశాఖ జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆల్ఫా కృష్ణ ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ హోం మంత్రి అనిత స్థాయికి తగ్గట్టుగా మాట్లాడటం లేదనీ,స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు జగన్ తగిన ప్రధాన్యత ఇచ్చారనీ,మంత్రి లోకేష్ కార్మిక సంఘాలను కించపరిచేలా మాట్లాడారనీ, స్టీల్ ప్లాంట్ అంశంలో చర్చకు మేము రెడీ. మీరు రెడీగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఎల్జి పోలీమర్స్ ఘటనలో కంపెనీ ప్రతినిధులను జైలుకు పంపాం. ఎమ్ ఎన్ సి కంపెనీ ప్రతినిధులను జైలుకు పంపిన చరిత్ర మాది. ఎల్ జి పొలిమర్స్ ఘటనలో రూ. కోటి నష్టం పరిహారం ఇచ్చాం.చరిత్ర లో ఎక్కడా ఇలాంటి పరిహారం ఇవ్వలేదు. హోం మంత్రి పనితీరు రాజ్యాం గంబద్ధంగా లేదు.కమ్యూనిస్ట్ నేతలను కాల్చిన ఘనత చంద్రబాబుది .రూ. 99 పైసలకే భూములు కట్టబెట్టడం సంపద సృష్టా..? మీడియా సమక్షంలో హోం మంత్రి అనిత చర్చకు రావాలనీ, ప్రజలకు చేసిన మంచిపై చర్చకు మేము సిద్ధం.హోం మంత్రి అనిత తీరు మార్చు కోవాలనీ సూచించారు.హోమ్ మంత్రి అనితకు ఇకపై ధీటుగా బధులిస్తాం..ఆమె ప్రతీ మాటకు సమాధానం ఇస్తాం.ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు.వైఎస్. జగన్ ఆలోచనా విధానమే రాష్ట్ర అభివృద్ధికి శరణ్యం అన్నారు.